క్కడుపునిండా తిండిలేని కలత నిద్రలోకి తొల్లి మొత్తం జారిపోయింది. వూరు బయట గజ్జి కుక్క మాత్రం ఓపికలేకుండా అరుస్తోంది. దాని ఓపికలేని అరుపు అక్కడి పరిసరాల్నేం ప్రతిధ్వనించ లేదు.

వూరి కుక్కలకీ, పల్లె కుక్కలకీ ఒక తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ఆసాములు తినగా మిగిలినవి పారవేసినప్పుడో, లేదా ఇళ్ళల్లో దొంగతనంగా జొర బడ్డప్పుడో వాటికి కడుపులు నిండుతుంటాయి. బజారుల్లో వాటి అరుపులు బలంగానే వినిపిస్తాయి.

పల్లె కుక్కల కీ అవకాశం ఉండదు. గుడిసెల ప్రక్క పారవేసే పదార్థాలు వాటి తీవ్రమైన నాసికా రంధ్రాలకు వాసనచూద్దామన్నా సాధ్యంకాదు. ఒకవేళ గుడిసెల్లో జొరబడితే వాటికి దొరికే పదార్థాలు ఏం ఉండవు. ఖాళీ గిన్నెలూ, బోర్లించిన సట్లూ తప్ప! ఎక్కడో వూరు బయల్లో ఏ కుళ్ళిన పదార్థాల్ని గతికినప్పుడో వాటికి కాస్త శక్తి వస్తుంది. ఆ శక్తి అర్ధరాత్రి దాకా మిగలదు. శరీరాంతరాల్లోని నరాల నన్నింటికీ కదిలించి అరవాల్సిన సమయాల్లో అరిచినా ఆ శబ్దాలు ఏ జీవి చెవులకూ బలంగా సోకి నిద్రాభంగ మయ్యే పరిస్థితులు ఉండవు.

ఈ దారుణమైన దారిద్ర్యాన్ని తట్టుకోలేక అవి వూరి బజారుల్లోకి జొరబడటానికి ప్రయత్నించి నప్పుడు, బలమైన వూర కుక్కలు గుంపులుగా కలబడి మరలా వాటిని పల్లెల్లోకే తరుముతాయి! చివరికి చేసేది లేక జీవచ్ఛవాలుగా ఉన్న ఆ కుక్కలు తమ దుర్భరమైన జీవితాన్ని ఆ పల్లెలకే అంకితం చేస్తాయి.

తమకున్న ఒకేఒక్క విశ్వాసాన్ని ఆ పల్లెకెందుకు ప్రకటించాలో కూడా వాటికి అర్థం కాదు. ఎక్కడ ఏం జరుగుతున్నా ఎవరు తమ ప్రక్కగా నడిచి వెళ్తున్నా అవి పట్టించుకోకుండా నిస్సారంగా తలలు నేలమీద ఆన్చి కునికిపాట్లు పడతాయి.

పల్లెల్లో పశు సంపదంటూ ప్రత్యేకంగా ఏం ఉండదు. ఏ చిక్కిపోయిన గొర్రో, వెంట్రుకలు రాల్చి, ఎముకలన్నీ లెక్కపెట్టటానికి వీలుగా ఉండే గేదెదూడో ఉసూరుమంటూ గుడిసెలకు బయట పడి ఉంటాయి.

పల్లె జనం హృదయాల్లోనే మాత్రం ఈ దేశపు మంత్రముగ్ధమైన రాజకీయం, చురుగ్గా అన్ని వైపులకీ తిరిగే తన నాలుకతో విదిలించిన వాగ్దానా ల్లోని ఒక భాగమైన, ఇంటికో పాడిగేదె కడవల కొద్దీ పాల నిస్తూ ఉంటుంది! చీకటి కలల్లో వారి మనసు ఏదో 'ఆశ'ను అనుభవిస్తుంది! మరలా వెలుతురు రాగానే వారి చీకటి ప్రాయమైన బరువు జీవితం ప్రారంభ మవుతుంది!

• •

ఆ పల్లెకు ఆ రోజు అర్ధరాత్రే తెల్లవారింది! ఉషోదయంలో దూరంగా ఎర్రగా పొటమరించిన సూర్యుడు గుడిసెల మీదికి వెలుగును పంపితే— ఇప్పు డొక్కొక్క గుడిసె ఎర్రగా కాలిపోయి, చుట్టూ చీకటికి వెలుగును వెదజల్లి సూర్యబింబాల్లా ముద్దల్లా ఎర్రగా మిగిలిపోయాయి. అర్ధరాత్రి అరచిన గజ్జి కుక్క నెత్తురు కక్కి చచ్చిపోయింది.




# అగ్నిబావుటా

బొల్లిముంత నాగేశ్వరరావు

పోయిన పంచాయతీ ఎన్నికల్లో 'దిక్కులేని మీకు ఇదే దిక్కు' అంటూ ఒక రాతి విగ్రహానికి వెంకునాయుడు కట్టించిన ఒక సిమెంటు దిమ్మె తప్ప ఆ పల్లెలో మరేం మిగల్లేదు. రెండు వందల దాకా ఉన్న చిన్నవీ, పెద్దవీ అయిన గుడిసెలు మొత్తం నేలమట్టమయ్యాయి. దేవాలయం ప్రక్కనే ఉన్న మర్రిచెట్టు క్రింద ఆకులు గుడిసెలు వెద జల్లిన సెగకి, పొగకి నల్లగా మారిపోయాయి. కొన్ని క్రిందకు రాలాయి.

పిల్లాజెల్లా మొత్తంగా చెట్టుక్రిందకే గుడి చుట్టూ చేరారు. అక్కడక్కడమాత్రం కొందరు మగవాళ్ళు బూడిద గుట్టల్లోంచి కాలకుండా ఉన్న నేమైనా దొరుకుతాయేమోనని, చెరువు నీటితో ఆర్పుతూ వెదుకుతున్నారు. మనుషులంతా మసి కొట్టుకుని కాలిన కొయ్యల్లా కనిపిస్తున్నారు.

కూడెంలో పెద్ద, అప్పన్నకు గుడిసెలకు నిప్పెలా పడిందో అర్థం కాలేదు. పడటం కూడా గాలికి ఎగువన పడింది. పిన్నట్ల గాలి ఉధృతంగా ఉంది.

కారణంగా ఒక్క ఇల్లూ మిగల్లేదు. అంతా కాల్చేసి ఎర్రటేరులు. వెనుక ఏదో ఆలోచన!

అప్పన్న చుట్టూ నలుగు రైదుగురు చేరారు. చేరిన వాళ్ళలో కోటి, శేషులు కుర్రవాళ్ళు. నిప్పు పడినప్పుడు వాళ్ళ గుడిసె గుడిసెనీ లేపుతూ, వాళా వాటిల్లోకి దూరి అందిన వన్నీ బయట పడేశారు. వీరితోపాటు గంగులు కూడా బాగా పనిచేశాడు. కొన్ని గుడిసెల్ని పీకి గుట్టయ్యటానికి ప్రయత్నిం చారు కానీ, వీస్తున్న గాలికి అగ్ని జ్వాలలు తమ నాలుకల్ని చాచి నిముషానికి ఐదారు ఇళ్ళను మింగే శాయి. ముందు, ఇళ్ళల్లో ఉన్న బట్టా, పట్టీ బయ టికి లాగటం మంచి దనుకున్నారు. ప్రాణాపాయం ఎవ్వరికీ జరుగలేదు. నరసేశు అమ్మకు వీపుమీద మాత్రం కాస్త బాగాకాలి బొబ్బలుకట్టాయి. మనిషికి వయసు ముదరటంలో నొప్పికి ఓర్చుకోలేక వూరికే ఏడవటం మొదలెట్టింది. పాముల రంగమ్మ ఏదో పసరు పోసి బొబ్బల మీద రాసింది.

ఏ పాము కరిచినా, ఏ జ్వరం వచ్చినా

తాజా వార్తలకు
ఆంధ్రప్రభ దిన పత్రిక
చదవండి

తెల్ల మచ్చల వైద్యం
వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు మరి ప్రశంసలు అందిస్తూ... ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవటం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.
ఈవైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చు మవిశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

మీకుపయోగించేవి
కుటుంబంలో ఎవరికేరోగం వచ్చినా కంగారుపడే పనిలేదు. ఐదురకాల ప్రఖ్యాతవైద్యులు, ప్రతిరోగానికి, ఇంగ్లీషు, ఆయుర్వేద, హోమియో, ప్రకృతి, మూలికా మందుల వివరాలు అందరికి తెలిసేలా "ఐదువైద్యవిధానాలు" అనే తెలుగుపుస్తకంలో వ్రాశారు. అవన్నీ షాపుల్లో దొరికే మందులే. 427 రోగాల విముక్తి మార్గాలున్నాయి. వెల రూ.16. మాత్రమే.
ఆహారవైద్యము:- మన ఆహారాల్లో మందులు సహజంగాఉన్నాయి. ఏరోగానికే ఆహారంతినాలో, అలారోగాలన్నీనయంచేసుకొనే మార్గాలున్నాయి. ధర రూ.10.
మూలికావైద్యము:- ఇంట్లో దొరికే మిరియాలు, జీలకర్ర, అల్లంవగైరా మూలికలతో ఏరోగానికేది ఎలావాడాలో మూలికావైద్యులు వివరించారు. వెల రూ.10. పోస్టుఖర్చు రూ.4 అదనం. ఏరెండైనా లేక అంతకుమించి ఒకేసారికొంటే, పోస్టుఖర్చులుఉచితం. దేశసేవ ప్రచురణలు, 5/3 ఆర్‌టి, పంజాగుట్ట కాలనీ, హైదరాబాదు-4 కు వ్రాస్తే మీక్కావలసినవి వి.పి. పోస్టులో పంపబడును.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానికను
వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
క్రింద పేర్కొనబడిన విలాసమునకు
కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు
విలాసము
PIN




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

రంగమ్మదే వైద్యం. ఏవేవో రకరకాల ఆకు పసర్లు పిండుతుంది. కొన్ని నయమవుతయ్—మరికొన్ని ఎదురు తిరుగుతయ్.

పరమేశు కూడా అక్కడే దిగాలుగా కూర్చున్నాడు. కాస్సేపటికి ఏమిటి కర్తవ్యమన్నట్టు ఇంకా జనంచేరారు.

పొద్దు బారెడెక్కింది. చీకటిలో ఎర్రగా కన్పించిన గుడిసెలు వెలుగులో నల్లగా, బూడిదగా నేలకు కరుచుకుపోయాయి. పూరు దూరంగా ఉండటంతో పెద్ద ఆసాములెవరూ ఇంకా చూడటానికి రాలేదు. ఐక్కవాళ్ళూ, పిల్లలవాళ్ళు మాత్రం వచ్చి వింతగా చూసిపోతున్నారు.

పూరికీ పల్లెకీ అరమైలు దూరం ఉంటుంది. మధ్యగా ఒక మట్టి డొంకమాత్రం ఉంది. అటూ, ఇటూ ముళ్ళపొదలూ రక్కిసపొదలూ డొంకపొడవునా ఉన్నాయి. మధ్య మధ్య ఎత్తుగా లేచిన రావిచెట్లు నాలుగైదున్నాయి.

రాత్రుళ్ళయితే పూరిలోంచి డొంకగుండా పల్లెకు చేరటం భయంగా ఉంటుంది. దారి నిండా ముళ్ళూ, పురుగూ పుట్రా...వర్షాలు కురిస్తే పగలు నడవటమే భయంగా ఉంటుంది. నల్లరేగడి...కాళ్ళు బురదలో దిగిపోతుంటాయి. మెత్తగా నానిన పాదాల్లోకి అంగుళం మేరగా ఉండే తుమ్మముళ్ళూ, ఇంకా పొడవుగా ఉండే ఈత ముళ్ళూ బాగా దిగబడతాయి.

పల్లెలో ఉండే చిన్ని చిన్ని వీధులు కూడా ఇందుకు భిన్నంగా ఉండవు. ఎందుకంటే పల్లె జనం తమ పొయ్యిల్లోకి వంట చెరుకుగా వాడేది ఈ ఎండిపోయిన ముళ్ళపొదలే—వీటిని వారు జాగ్రత్తగా తెచ్చుకుని గుడిసెలకు ప్రక్కగా ఉంచుతారు. అవి గాలికి అటూ, ఇటూ చెదిరి పల్లె మొత్తంగా పరుచుకుంటాయి.

ముళ్ళు ఇరగటం వారికి ప్రతినిత్యం అలవాటే.

కొందరి కాళ్ళు ఇరిగిన ముళ్ళతో కాయలు కాచాయి కూడా. ఇప్పుడా జనమంతా ఒకచోటుకు చేరారు. వారి మనసుల్లో ఒక ముల్లులాంటి ఆవేదన.

'పల్లెకు నిప్పెలా పడింది?''

అదే విషయాన్ని అక్కడ పోగువడ్డ జనానికేసి అప్పన్న అడిగాడు.

శేషులు అందుకొని—

"ఎలావడతదే...ఎవరో పెట్టే ఉంటరు."

"పల్లెకు నిప్పెట్టాల్సిన అవసరం వోరికుందిరా?'' అప్పన్న మరలా ప్రశ్నించాడు.

"ఏగువమండి గుడిసెలు అంకడిదీ—ఎంకటేసుది. అదిగో, అళ్ళిద్దరూ ఈడనే ఉండరుగా... అడగండి'' శేషులే అన్నాడు.

అంకమ్మనీ, ఎంకటేసునీ చూసి అప్పన్న అడిగాడు.

"పొయ్యిలు ఆరిపేయలేదురా మీరు?''

అంకడు లేచి—

"ఏంటే అట్టడుగుతవ్ మావా! మన పొయ్యిలు ఆరిపేసేదాకా ఉంటయా ...ఆట్టాగని అద్ద రేతిరిదాకా ఉంటయా. చెత్త పెదారమ్మా, ముళ్ళ పుల్లలూ మండగానే బూడిదై ఆరిపోతయ్

గండే...ఇంకా మనం ఆరిపేసేది ఏడ?"

"అంతేనే బావాయి." ఎంకటేసు కూడా అన్నాడు.

"దడి దగ్గర బుడ్డి ఉంచితే ఏ ఎలికో ఎడేసి తాటాకు అంటుకుంటయేమో!" పరమేశు అందుకుని అన్నాడు.

"బుడ్ల దగ్గరేంటిరా...దడిలోనే ఎట్టేసినాం ఎప్పుడో...ఎరిగుండి ఎందుకురా అట్టగంటవ్— కిరసనాల ముకం సూసి ఎన్ని రోజులయిందిరా... నీ ఇంట్లో బుడ్డి ఎలుగుతుండదేమో...మా ఇంట్లో దీపాలారిపోయి నాలయ్యింది!" ఎంకటేసు లేచి అన్నాడు.

"పెభుత్వమోరు సారాయి సప్లయ్ సేసి నట్టుగా కిరసనాల ఇత్తుండ్రా! మజా ఉండి తాగటానికి డబ్బులే ఉండలిగానీ, ఈచ్చణంలో లారీల్లో, సీపాల్లో దించేత్తదిరా పెభుత్వమోరి సారాయి కొట్టు."

శేషులు లేచి అన్నాడు.

అక్కడ గుమికూడిన జనం అందరికీ ఆ మాటలు నిజమే అనిపించాయి. కానీ వారెవరూ ఆ మాటలకు చలించి బయటికి ఏవిధమైన ఆవేదనన్నా వ్యక్తం చెయ్యలేకపోయారు.

పండగొచ్చినా, పబ్బమొచ్చినా వారి సంపాదనలోని మొదటి రూపాయి ఆ దుకాణంలోకే పోతుంది! తమకే అర్థంకాని ఒకవిధమైన నిరాశా నిస్పృహల నిజాన్నుండి కాస్సేపు మత్తుగా నిస్పృహను కోల్పోవటం వారికి ఆనందం! నిజాన్ని మరిపింప చేసే ఈవిధమైన ఆనందం పేదవారికెక్కడ దూరమవుతుందోనని ప్రభుత్వం చాలా చురుగ్గా సారాయిని సప్లయి చేసి దుకాణాలకి పంపుతుంది! అందుకే వారి పేరున న్న దుకాణాల్లో, బియ్యమూ పంచదార, కిరోసిన్‌లాంటివి దొరక్కపోయినా సారాయిమాత్రం పుష్కలంగా త్రాగినంతా దొరుకుతుంది!

అప్పన్నమాత్రం—

"నిజమేరా శేషూ" అనగలిగాడు. అప్పన్నకు వయసు పెరిగినకొద్దీ ఆలోచన పెరిగింది. సుదీర్ఘమైన తన జీవిత పోరాటంలో రవ్వంత నిజమైన సుఖాన్ని అప్పన్న అనుభవించి ఎరుగడు. అతని అలిసిపోతున్న రెక్కలు విరామంలేని పరిశ్రమను చేస్తూనే ఉన్నాయి. అతని రెక్కలు సృష్టించిన ఈ దేశం సంపద అతని ఎంటి క్రిందకుమాత్రం రాలేదు! ఇదే విషయాన్ని అతడు అనేకసార్లు ఆలోచించాడు. తనకే తెలీని కోపమూ కసీ అతనిలో ఒక్కసారి పెల్లుబికేయి.

అలాంటి సమయాలు అతనికి తరచూ తారస పడుతుండేయి. పగలెల్లా శ్రమ చేసి ఇంటి కొచ్చినప్పుడు పళ్లెంనిండుగా అన్నం దొరికేది కాదు. ఎప్పుడైనా దొరికితే సజావుగా ఉండే కూర దొరికేదికాదు.

ఎన్నికల్లో చక్కగా మాట్లాడే వెంకునాయుడు కూలి రేటు ఎప్పుడూ తగ్గిస్తుండేవాడు. తగ్గించిన కూలి రేటుని ఏదో ఒక సాకుపెట్టి ఇరగ్గోసి ఇస్తుండేవాడు. పై పంటిలో క్రింది పెదవి నొక్కిపెట్టి...ఏం సేందుకు పాలుపోక వెనక్కి తిరిగి వచ్చేవాడు.



భయంగా వుండే చీకటి రాత్రుల్లో...చలి చిల్లుల దుప్పటిగుండా శరీరాన్ని కొరుకుతున్నప్పుడు దుప్పటి కొనలేని అసహాయస్థితిని తనను వెక్కిరించి నప్పుడు అప్పన్నకు కోపం వచ్చేది.

పనులు సరిగా చేస్తున్నారో లేదో చూసేందుకు చలికోటు మీద రగ్గు కప్పుకుని, కాళ్ళకు సాక్సు చలిబూట్లు వేసుకుని, తలకు మఫ్లర్ చుట్టుకుని, మూరెడంత చేబోలు పొగాకు చుట్టతో వెంకునాయుడు పొలంమీద ప్రత్యక్షమైనప్పుడు కూడా అప్పన్నకు కోపం వచ్చేది. చిల్లుల దుప్పటి మీదా చలి కొరికిన గాయాలమీదా!!

ఇంకా అప్పన్నకు కోపం వచ్చిన పరిస్థితులు చాలా ఉన్నాయి!

మగత నిద్రలో వర్షం ప్రారంభమైనప్పుడు తన గుడిసెలో మంచం వెడల్పు చోటు కూడా పొడిగా మిగలనప్పుడు తెల్లవార్లూ నిద్రకు వెలిగా, చీకట్లో దీపం కూడా లేకుండా గడిపినప్పుడు అప్పన్నకు కోపం వచ్చేది.

చలిబారిన దవడల క్రింద ఓడిముక్క కూడా లేకుండా, "ఏమేంటి బాబుగారూ." అంటూ వెంకునాయుడు మేడముందు నిలబడ్డప్పుడు— పొడిగా ఉన్న హాలులో సోఫా సెట్టుమీద వెంకునాయుడు వేడివేడి టీ చప్పరిస్తూ కూర్చున్నప్పుడు అప్పన్నకు అంతరాంతరాల్లో ఎక్కడో కసి పొటమరించి మాయమయ్యేది.

జ్వరం వొచ్చి మూల్గినప్పుడూ దగ్గొచ్చి గుండెలు పట్టుకుపోయినప్పుడూ, పట్నం పోతే ప్రభుత్వం వారి ఆసుపత్రుల్లో రంగునీళ్ళు కూడా దొరకని దుస్థితి గుర్తుకొచ్చినప్పుడూ అప్పన్నకు కోపం వచ్చేది.

వెంకునాయుడికి జలుబు చేస్తే అతని మేడముందు డాక్టరుగారి కారాగినప్పుడు కూడా అప్పన్నకు ఆవేశం వచ్చేది.

ఏదో అన్యాయం జరిగిపోతుందని అప్పన్న మనసు తనను తాను హెచ్చరించుకునేది. కానీ అది అతని కమాహ్యమై ఇతరులకు చెప్పేందుకు మాటలుగా మాత్రం బహిర్గతమయ్యేది కాదు. లోపల రాజుకుంటున్న నిప్పులా కుమిలి కుమిలి అతని శరీరాన్ని దహిస్తుండేది. ఇప్పుడు అలవాటు కునే కొంప కూడా దహనమైపోయింది.

ఏమిటి దీనికి మార్గం—

అప్పన్న మనసు వెదుకసాగింది.

• • •

"తిలోత్తమ" లాడ్జిలో, ఎయిర్ కండిషన్డు చల్లని గదిలో వెచ్చని విస్కీ సిప్ చేస్తూ, రొయ్యల వేపుడు చప్పరిస్తూ నందనరావు ఎదురుగా ఉన్న ఒకానొక ప్రముఖ వ్యక్తితో పిచ్చాపాటీ మాట్లాడుతున్నాడు. చావల్ మ్యూజిక్ తీయగా వినిపిస్తుంది.

నందనరావు నల్లగా, లావుగా ఉన్నాడు. కేరళ నృత్యంలోని స్త్రీ ఆకారానికి చెంపలు గుండ్రంగా ఉన్నట్టు ఆయన గవదలు కండలు పట్టి ఉబ్బి ఉన్నాయి. ముక్కు కూడా ముఖానికి తగ్గట్టు వెడల్పుగా ఉంది. వెడల్పుగా ఉండే ముక్కు క్రింద మొలకల్లాంటి మీసాలున్నాయి.

ఆయన కళ్ళు ఎర్రగా ఉన్నాయి. జుట్టు తెల్లగా ఉంది. చెంపలు నల్లగా ఉన్నాయి. ఆయన నవ్వి నప్పుడు పళ్ళు పసుపు రంగులో కనిపిస్తున్నాయి. పెదాలు గోధుమ వర్ణంలో ఉన్నాయి. పరిశీలనగా చూస్తే పంచరంగుల ముఖచిత్రంలా, విచిత్రంగా కనిపిస్తున్నాడాయన.

ఖద్దరు లాల్చీ, బెత్తెడు వెడల్పు అంచులో ఉన్న పంచె ఆయన్ని ఈ దేశంలోని ఒక ప్రముఖ వర్గం లోకి తీసుకుపోయి చూపెడుతున్నాయి.

పనిచెయ్యకుండా పక్కవాడ్ని దోపిడీ చెయ్యటం ఈ దేశం విలాసాల నిలయాల్లో విద్యిలాసంగా తిరగటం. అధికారం చేతిలోనూ, అహంభావం మనసు లోనూ కలిగి— లావుగా, ఎత్తుగా ఉండటం ఈ దేశంలోని ప్రముఖత్వానికి సంకేతాలైతే అవన్నీ నందనరావులో పుష్కలంగా ఉన్నాయి.

నందనరావు ఏ విశ్వవిద్యాలయంలోనూ చదవ లేదు. ఈ దేశ నిర్మాణాని కుపయోగపడే ఇంజనీరింగ్ చదువుగానీ, దేహ నిర్మాణంలో గొప్పగా సరితూగే

FREE !!! ఉచితం!!

ముత్యాల సరాలు

# మరణం

మార్చి పదహారవ తేది తిరుమల నుండి శ్రీహరిమెట్టకు వెళ్తున్న ప్రయాణీకుల బస్సు తిరుమల తిరుపతి ఘాట్‌రోడ్డు మీద ప్రమాదానికి గురియైనందు వలన పదహారు మంది హఠాత్తుగ మరణించారు. అలాగే మార్చి పదమూడవ తేదీన ఒక బ్రహ్మాండమైన చింతచెట్టు కూలిపోయి ఒక లారీ మీద పడుట వలన రంగారెడ్డి జిల్లాలోని కొండగల్లు గ్రామములో తొమ్మిది మంది అసువులను కోల్పోయారు. పదముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. తీవ్రంగా వీచే గాలి, ఉధృతంగా కురుస్తున్న వర్షం బారినుండి తప్పించుకొనుటకు చింతచెట్టు నీడను ఆశ్రితులు కాగా ఆ చెట్టు కూలి తొమ్మిదిమంది ప్రాణాలను ఆహుతిగ తీసుకొంది. అందులోని వారంతా పెళ్ళి జనం.

పెళ్ళివారు ప్రయాణం కొరకు ఎంత కాలం నుండి సిద్ధపడ్డారో, తిరుమలనుండి శ్రీహరిమెట్టకు పయనించిన ఆ ప్రయాణీకులు ఈ ప్రయాణం కొరకు ఎంతగ సిద్ధపడ్డారో, చీరెలు, సారెల గూర్చి విందులు, వేడుకలు, పిండివంటలు పప్పు భోజనాల గూర్చి ఎంతోమంది కలలు కనియుండవచ్చు. అయితే ఎవ్వరూ వూహించని ఈ ప్రమాదం వచ్చినడి అనేకులు అసువులు కోల్పోయారు.

కొంచెం కునికి నిదురించినప్పుడు, కనులు మూసి కమ్మని కలలు కనేటప్పుడు, హాయిగ కూర్చొని కళ్ళ ఎదుట కనిపిస్తున్న కమనీయ దృశ్యాలను తిలకిస్తున్నప్పుడు, జీవిత చక్రాలు సాఫీగ ఒడుదుడుకులు లేక సాగిపోతున్నప్పుడు ఏ మానవుడూ వూహించని వేళల్లో అకస్మాత్తుగా మన మీద విరుచుకొని పడే మృత్యువును ఆపగలిగే వారెవ్వరు ?

ప్రయాణం కొరకు సిద్ధపడుతాం, వివాహం కొరకు సిద్ధపడుతాం, పరీక్ష కొరకు సిద్ధపడుతాం. పుట్టబోయే బిడ్డ కొరకు సిద్ధపడుతాం. అయితే ఎవ్వరూ అనుకొనని క్షణములలో మన మీద పడి తన గుప్పిటిలో మనలను బంధించుకొని పోయే ఈ 'మరణం' కొరకు ఎంతమంది సిద్ధంగా ఉన్నారు?

నాస్తికులు తప్ప మరణించిన పిమ్మట, చేసిన క్రియలనుబట్టి నాకమో, నరకమో, పరలోకమో పాతాళమో ఏదో ఒక దానిలో నిత్యత్వాన్ని గడుప వలసి యుంటుందనే ఒక నమ్మకం అందరికీ ఉంది. మానవులకు హాని కలిగిస్తున్న భూత, ప్రేత, పిశాచాలు నివసించే నరకములో నివసించాలని ఎవ్వరు కోరుకొనరు. సర్వ శక్తి కలిగి, సర్వాంతర్యామియై సదా కాలము ఏకరీతిగ నుండే దేవుడు నివసించే పరలోకములోనే నివసించాలని అందర్నూ కోరుకొంటారు. దాన ధర్మాలు, తీర్థయాత్రలు మనకు పరలోకములో స్థలం సంపాదించలేవు. దానమిచ్చిన వారిని దీవించి దరి చేర్చి, అలా గివ్వని వారిని హతమార్చి త్రోసి వేసే లంచగొండి కాదు మన దేవుడు.

మానవ జీవితం మరణంతో అంతం కాదు. మరణం మన స్వభావములో ఏ మార్పును తీసుకొని రాదు. వారి వారి పాపక్రియలలో మరణించిన వారు ఈ పాప క్రియలంతటికీ కారకుడైన సాతాను రాజ్యం చేరవలసిందే. హృదయ పరివర్తన లేక ఎవ్వరూ ఎన్నడూ స్వర్గరాజ్యములో అడుగు పెట్టలేరు. మీరు పై నుండి జన్మించని యెడల పరలోక రాజ్యము చూడలేరని పలికిన క్రీస్తును గూర్చి తెలుసుకొన్నారా?

పదలవాడ చంద్రమతీదేవి

ఉచితం !! ఉచితం !!!

దైవస్వరూపుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర. ఆయన కమనీయ బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ పేరు నామా ఈ రోజే తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి వెంటనే మీకు ఉచితంగా పుస్తకం పంపుతాము.

ఇదీ అడ్రసు,
డాక్టర్ ఎస్.
జాన్ డేవిడ్,
ఫా కార్నర్స్,
పోస్టు బాక్సు నం. 315
విజయవాడ-2. ఆం. ప్ర.
FAR CORNERS.

GOSPEL MESSAGE INSERTED BY FAR CORNERS.

శాస్త్రీయంగానీ, న్యాయ నిర్మాణంలో నిలబడే 'లా' చదువుగానీ నందనరావు చదవలేదు. ఇవేమీ చదవకుండానే నందనరావు ఈ దేశం ప్రముఖుడయ్యాడు.

నందనరావుకి అంతస్థుల భవనం ఉంది. ఆ భవనం ముందు బారుగా, ఎర్రగా ఉండే కారుంది. ఆ కారు తరుచూ నడపటానికి పరిశ్రమలూ, బాంకులూ ఉన్నాయి. పరిశ్రమల్లో ఉత్పత్తి బాంకుల్లో డబ్బూ నందనరావు పేర నున్నాయి. వీటన్నింటికీ మూలమైన ఒక జీవితానుభవం నందనరావులో ఉంది.

ఒకసారి నందనరావు కారుదిగి లోపలికొస్తున్నాడు. ఎర్ర గులాబీ చెట్లు, ఇటూ, అటూ పత్తుగా ఉన్నాయి. సోఫా మీద ఆయన శ్రీమతి కూర్చుని ఉంది.

పూవులు స్వాగతం పలికినట్లూ, శ్రీమతి నవ్వినట్లూ ఫీలయి నందనరావు ఉత్సాహంగా పొంగిపోయేడు. వెంటనే ఆయనకో ఆలోచన వచ్చింది. టక్ టక్ పడే అడుగుల్ని టపీమని ఆపేశాడు. ఒక గులాబీ చెట్టు వంక మృదువుగా, ప్రేమగా చూశాడు. విచ్చుకున్న పుష్పం ఒకటి ఎర్రగా కనిపిస్తుంది. వెంటనే దాన్ని తుంచాడు.

ఇప్పు డాయన అడుగుల్లో వేగం తగ్గింది. మెల్లగా, మధురంగా ముందుకు పడుతున్నాయ్.

ఆయన చేతిలో గులాబీ పూవూ, కళ్ళల్లో శ్రీమతి మెరిసిపోతున్నారు.

పచ్చని రంగు చీరెలో పసుపు పచ్చని శరీరం. చిన్నపైట బాల్చీ అంతకొప్పూ, చెవులకు గాజులంత రింగులూ, చేతులకు బంగారపు గాజులూ, మెడలో నగలూ ... వీటన్నింటికీ తగ్గట్టు ముఖంలో అందమూ.

ఎర్రగా ఉండే పెదాల క్రింద తెల్లగా నవ్వుతున్నప్పుడు మెరిసే పలువరుస.

ప్రక్కనే ఎవ్వరూ లేకపోవటంతో ఒక పువ్వు కొప్పులో, ఒక ముద్దు పెదాల మీద పెట్టాలని అనుకుంటూ ముందుకు వస్తున్నప్పుడు —

పాదచాటునే ఉన్న కుక్క 'భౌ' మంది. నందనరావు త్రుళ్ళి పడ్డాడు.

ఎంతమధురమైన భావన—వెధవ కుక్క అరుపుతో చలించింది. ఎంత తీయదనం ఎర్రని పెదాల్లో గుండా స్వీకరించే ముందు ప్రేమగా స్పందించాల్సిన హృదయం బరువుగా భయపడింది.


ఆయన మనసులోకి కోపం వచ్చింది. వెంటనే కుక్క దగ్గరికి పోయి కాలితో బలంగా తన్నాడు.

అప్పటికే తన తప్పును తెలుసుకుని, తోకూపుతూ క్షమించమని ఆశగా ఆయన వైపుకి ముఖం ఎత్తిపెట్టి, చూస్తున్న కుక్కకి యజమాని ప్రవర్తన విచిత్రంగా తోచింది. ఏడుస్తున్న అరుపుతో ఒక మూలకు పోయి విచారంగా ఒదిగిపోయింది.

నవ్వుతున్న శ్రీమతి కాస్త టపీమని సోఫా మీది నుంచి లేచింది.

"ఏమిటలా ప్రవర్తించారు?" ముఖంలో చికాగ్గా అడిగే సరికి 'మూడ్' చెడిపోయింది నందనరావుకి.

శ్రీమతి కోపం వస్తే చేతిలోని పూవు కొప్పులో పెట్టినా, ప్రేమగా ముద్దు పెదాల మీద పెట్టినా



పాకం రుచిని కోల్పోతుంది. అందుకే ఆయన వెంటనే కుక్క దగ్గరకు పోయి,

"మై డియర్ టామీ! మరేం అనుకోకు ... వీడి చిన్న పొరపాటు— వాడి చిన్న పొరపాటు."

చేతులో నిమరదీశాడు.

టామీ తోక వూపింది.

తర్వాత బిస్కెట్లు ముందు పడేశాడు.

కుక్క ఆనందంగా తింది!

శ్రీమతి ముఖంలో సంతోషం! అవును. తన భర్త ఎంత దయామయుడు. ఆగ్రహం, అనుగ్రహం ఆయనలోనే ఉన్నాయి. పిచ్చితనం, ప్రేమతనం ఆయనలోనే ఉన్నాయి. గట్టిదనం, మెత్తదనం ఆయనలోనే ఉన్నాయి. మృగతనం, మనిషితనం ఆయనలోనే ఉన్నాయి.

ఇంకా ఏవేవో కాసేపు వూహించుకుని ఆమె మురిసిపోయింది.

అదే సమయంలో ఆమెకు మరో విషయం కూడా గుర్తుకు వచ్చింది. ఏదో షికారుకు వెళ్తున్నారు. క్లీనర్ కారు సరిగా తుడవలేదు. ఆ షికారట కోపం వచ్చి వాణ్ని బలం కొద్దీ తన్నినప్పుడు క్రింద పడ్డాడు. పడ్డ వాణ్ని పెటీ పెటీ బాదారు.

వాడి చేతులూ కాళ్ళూ దోక్కుపోయి, వళ్ళు చిట్లి నెత్తురు వచ్చింది.

అయితే నేం ...

వెంటనే జేబులోంచి పది రూపాయల నోటుతీసి వాడి చేతిలో పెట్టి ...

"ఛా ... మందు వేయించుకుని నయంచేసుకో" అన్నారు. ఎంత వెళ్ళలాంటి మనసు కాకపోతే ... కొట్టిన వాడికి మరలా డబ్బు లిస్తాడు.

ఇలా ఎన్నో ...

ఇప్పుడు నందనరావు ఎదురుగా ఉన్న ప్రముఖ వ్యక్తితో మాట్లాడు తున్నాడు.

"... వ్యాపారానికి పెట్టు బడి అవసరం. ఎన్నికల్లో నిలబడాలంటే ప్రజల అభిమానం అవసరం. పెట్టుబడి సంపాదించాలంటే అనేక మార్గాలు! అభిమానం సంపాదించాలన్నా అనేక మార్గాలు!

ఎదురుగా ఉన్న ప్రముఖ వ్యక్తి అంటున్నాడు.

"నిజమే ... కానీ బయటపడితే ..."

"బయట పడటం కాదు. గిట్టని వెధవలు బయట పెడతారు! అందుకు భయపడాల్సిన అవసరం లేదు!" ప్రముఖ వ్యక్తి అంగీకారంగా తల ఆడించాడు.

నందనరావు లేచాడు. ఫోన్ దగ్గరకు పోయాడు.

"హలో ..." అన్నాడు, అవతల నుంచి —

"ఎవరు కావాలండీ, ఎవరండీ మీరు?"

"నేను ... నందనరావుని. గుళ్ళలవారు కనెక్షన్ ఇవ్వండి. వెంకునాయుడు ... చాలా అవుతసరం."

* * *

కాలిన బూడిద గుట్టల్ని ముందేట్టుకుని గుట్టగా ఒక చోట కూర్చున్న పల్లెదగ్గరికి—వెంకునాయుడు, నందనరావూ, ఇంకా కొంతమంది పెద్దలూ ఒక్కసారి వూడిపడ్డారు.

నిరాశా, నిస్పృహల్లో ముడుచుకు కూర్చున్న ఆ జనం కళ్ళల్లో, ఏవో అవ్యక్తమైన ఆశలు మెరిసి, ఒక్కసారిగా వారంతా లేచి నిలబడ్డారు. వీరంతా ఎందుకొచ్చారో అర్థం కాక అప్పన్న అయోమయంగా చూస్తున్నప్పుడు,

వెంకునాయుడు ఆనందనరావుతో చెప్పాడు.

"వీడు అప్పన్నండి ... పల్లెకు పెద్ద."

నందనరావు వేగంగా రెండడుగులు ముందుకు వేసి అప్పన్న చేతులు పట్టుకుని —

"ఏం అప్పన్నా....ఎంత దారుణం జరిగిపోయింది. ఈ ఉదయమే వెంకునాయుడు నాకు ఫోను చేశాడు. మా గ్రామం హరిజనుల ఇళ్ళన్నీ కాలిపోయినయ్యని."

"ఇంతకూ తమరు గోరు ..." అప్పన్న అనగానే...

"అరెరె ... చెప్పటం మర్చిపోయాను. వీరు నందనరావుగారని మనకు రాబోయే ఎం. ఎల్. ఎ. మంత్రికూడా అయే అవకాశం ఉంది. హరిజనులన్నా, గిరిజనులన్నా ఈయనకు ప్రాణం. ఎక్కడ వారికే ఆపద వచ్చినా తనకు తెలియజేయ మంటాడు. వారికోసం తన జీవితాన్నంతా వెచ్చించటానికి నడుం కట్టుకున్నాడు. స్వతంత్ర మొచ్చి ఇన్నేళ్ళయినా వారికి గృహా లెందుకు కట్టివ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నారు.

మనిషి కో ఇల్లూ, ఇంటికో దీపం, దీపంగల ఇంటి కో గేదె, గేదె గల ఇంటికో ఎకరమూ అని వీరి సిద్ధాంతం. అలా సాధించే వరకూ తను నిద్రపోనని ప్రతిజ్ఞ చేశారు. వీరు గనుక రేపు గెలవటం జరిగితే మంత్రిగా మారితే ... ఇంక హరిజనులకు దిగులే ఉండదు." ఇంకా ఏమేమో చెప్పబోయిన వెంకు నాయుడ్ని ఆపి ...

"ఆగు ... వెంకునాయుడూ! మాటలు కాదిప్పుడు మనకు కావాల్సింది చేతలు. వారికి వెంటనే ఇళ్ళు కట్టే ఏర్పాటు చెయ్యాలి."

"తాత్కాలికంగా సేనేదో తలదాచుకునే ఏర్పాటు చేస్తాను, ఈ లోగా తమరు ఇళ్ళు కట్టించే ప్రయత్నం చెయ్యండి!" వెంకునాయుడు అనగానే

"త్వరగా పనులు జరిగిపోవాలి" నందనరావు అన్నాడు.

ఈ సంభాషణ అంతా తమ ముందు జరగుతుంటే పల్లె ప్రజల హృదయాలు తేలిక గావటం మొదలయ్యాయి. వెంకునాయుడికి తామంటే ఎంత శ్రద్ధో తలచుకొనేసరికి వారి మనసులు ఆనందంగా వూగిపోయాయి. హరిజనులకు ఎక్కడ కష్టం కలిగినా తన కష్టంగా భావించే నందనరావంటే వారి గుండెల్లో ఏదో ఋణానుబంధం ఏర్పడింది. కాలిపోయిన గుడిసెల్ని గురించి వారికి విచారం పోయింది. కట్టబోయే గట్టి ఇళ్ళను గురించిన సంతోషమే వారి వూహల్లో చోటుచేసుకుంది. అప్పన్న పరిస్థితి మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది. అతని వూహలు మరో విధంగా పరుగెత్తాయి.

రేపు వెంకునాయుడు ప్రెసిడెంటు అవ్వటానికీ, నందనరావు ఎం. ఎల్. ఎ. అవ్వటానికీ ఇదో మార్గం. సంవత్సరాల తరబడీ అతని గుండెల్లో రగులుతున్న విషాదాన్ని ఒక్కసారిగా గుప్పుమంది.

నందనరావు పంచి తెరచి మూడొందల రూపా యల్ని అప్పన్న చేతిలో పెట్టబోయాడు.

అప్పన్న —

"వద్దు బాబూ ... ఈ డబ్బు మీకాడనే ఉంచండి. ఈ మూడొందలతో మాకో దారి దొరకదు. దరి దొరకదు.

ఇక ఇళ్ళు కట్టిస్తా మంటారా ... అయ్యో వద్దు బాబూ మాకు.

"ఏటిరా పిచ్చి ముకాలూ, ఇంతవక్కా రాయీ, సిమెంటుతో ఇళ్ళు కట్టిత్తా ఉంటే ... వద్దంటా రేటిరా" అంటూ అడుగుతారేమో ... యూనాదులికి కట్టి నిళ్ళు మూసినాం బాబూ! ఏంకునాయుడుగోరి ఉచ్చల దొడ్లల్లా ఎంత సక్క గుండయ్యో. అటి కంటే మా గుడిసెలే ఎంతో మెరుగు. ఏరే నానెందుకు బాబూ సెప్పటం.

మూడు ముద్దలు తినటానికి మట్టి బొచ్చె, నత్తుగిన్నే ఒకటే బాబూ! దేంట్లో తిన్నా మా బువ్వకు కలిసేది కారమే. బువ్వ మారే యోగం మా కిప్పట్లో లేదు గాబట్టి మట్టి బొచ్చెల్లోనే తింటం.

"మటి బొచ్చెలు మాటిమాటికీ పగులుతయ్‌రా. నత్తుగిన్నె కానాకాల ముంటుంది... ఒక్కొసారి సెప్పెయండ్రా అంటారేమో! అదే సెప్పుతుండాం బాబూ!

మా గుడిసె లెందుకు కాలినయ్యో మాకు తెలవటం లేదు. ఇన్నాళ్ళా మా కడుపులు కాలతుండా, వోరికీ రాని దయ — గుడిసెలు కాలగానే తవరి గుండెల్లో ఎందుకుట్టినదో ... పుట్టిందే తడువుగా తవరు పరుగెత్తు కెందుకు ఇట్టా వూడిబడ్డారో ... మా మట్టి బుర్రలకైతే అంతగా తెలవదుబాబూ.

మట్టిబుర్ర లేటంట రేమో ...

మావు నడిసేది మట్టి మీద. మావు పడుకొనేది మట్టి మీద. మావు పనిచేసేది మట్టి మీద.

మట్టిని నాగళ్ళతో తిరగేస్తం. పారలతో సెక్కుతం. నీరెట్టి గిలకొడతం. మొక్కల్ని నాటతం. అందుకని మా వంటిలో, కడుపులో, మా తలల్లో మట్టే ఉండది! కానీ తవరిగోరి తలల్లో మా మట్టి ముకాలకు తెలవందేదో ఉంటదిబాబూ!

తవరి పాదాల మట్టి ఎన్నడూ అంటదు. ఈ భూదేవికి ఎత్తుగా అంతస్తుల్లో ఏడనో ఉంటరు సలవ గదుల్లో, సితిపితే పాలుగారే ట్లుంటరు. అయినా బాబూ! ఈడనో గమ్మత్తు దొర్లుతుండది.

ఇంత మట్టిపనిచేసినా ... మా కంటూ గుప్పెడు మట్టి సిటికెడు గింజలు పండించుకోటానికి లేదు.

ఆ మట్టికోసరం ఈ మట్టి మడుసులు ఏడ తిరగబడతరో నని ... ఆ మటి ఏడ కావలంటరో నని ఇప్పుడు కొత్త మట్టికి ఎత్తుగా, దిమ్మెల్లాంటి సమాదులు కట్టి మమ్మల్నందులో కెక్కిత్తుండరు. ఇంక ఆ మీదట ఈ ప్రాణమున్న కలేబరాలు, అన్నీ మరిసిపోయి తవరు కట్టిన సిమెంటు సమాధుల్లో సివరిగాలి పీలుస్తరనీ, సక్కగా కాలం గడుస్తుందనీ సావుకార్లంతా తలుస్తరు.

సమాదుల్లా గుండయ్ రా!? మేం కట్టే యుంట రేమో ...

ఎంకునాయుడుగారి మేడెక్కి సీకట్లో మీరు సూడండి బాబూ! ఈ వూరుకు దూరంగా ఎంతగానో బీతి కొలుపుతా మీరు కడతా రన్న ఇళ్ళు ఎట్టాగ కనపడతయ్యో ...

ఒకటే తేడా బాబూ ... సమాదుల్లో సచ్చినోళ్ళుంటరు. మీరు కటే దిమ్మెల్లాంటి సమాదుల్లో ఎప్పుడూ సత్తా బతికేవోళ్ళం ఉంటం.

సత్తా బతికే దేంటంటరా ...

ఈ ఇళ్ళల్లొంచి మావు బయటి కెలితే ఏటి దొరకతయ్ బాబూ! పుచ్చినబియ్యం రూపాయికి సోలెడు. ఉప్పు గోంగూరలోకి కొరుక్కునే ఉల్లిపాయ కూడా అందకుండా పోయినది! సమాదుల్లోకి దీపా లెందు కనకుండారేమో ... కిరసనాల కరువయినాది, పప్పూ, నెయ్యా, మా కెప్పుడూ దొరక వనుకోండి బాబూ! సవి సత్తిన నోళ్ళలోకి ఎండు సేపలి పులుసు కింత సింతపండు కూడా సవ్వుకగా దొరకటం లేదు.

ఎదుగుతుండే పిల్లల కింత కడుపునిండా కూడెట్టుకొనే యోగం లేదు. ఆళ్ళంతా మీలాంటి పెద్దోరి సావిట్లలో పని మడుసులుగా బతుకుతుంటారు. హోటల్లో కప్పులు కడిగేవోరూ, తవరి ఇళ్ళూడిసే వోరూ, కారులు తుడిసే వోరూ, సెప్పులు సుబ్రం సేసేవోరూ అంతా మా బిడ్డగాళ్ళే బాబూ!

మావు మట్టినుండి దాన్నెం పండిస్తం— ఆ పండిన దాన్నెన్ని తవరు గాదెల్లో పోసుకుంటరు. ఆ మీదట ఏదో కొంత పెభుత్వమోరికి పన్నుగా ఇస్తరు. ఆ పన్నులు తీసుకుంది పెభుత్వమోరు ఏమో పనులు సెయ్యాలి కాబట్టి కంటాక్టరుగోరిని పిలిపిస్తరు. ఆరూ, ఈరూ మాటాడుకుని సిమెంటు వాసనతో ఇసక కలిపి ఏయో రాళ్ళు నిలబెట్టి ఎల్లిపోతరు. ఆ రెల్లిన దగ్గర నుండి మావుతినే కారం మెతుకుల్లో ఇసక రాలటం తప్ప మరే టౌరుగుటది బాబూ!

అందుకని బాబూ! మా ఇళ్ళు మావే కట్టుకుంటం. మమ్ముల్ని అందలా లెక్కించటం ఆట్టగుంచండి. తవరుగోరు మా జోలికి రాకుంటే మా కదే పదేలు.

మా గుడిసెల కెవ్వరు నిప్పెట్టేరో ఇంతవరకు మాకు తెలవలేదు. ఎవులో ఈ గుడిసెలకి అగ్గి పెట్టి ఎల్లిపోయినరు. ఆరిసిన గజ్జి కుక్కనిమాడండి. బాబూ! ఆడ నెత్తురు కక్కి సచ్చినాది.

ఎవురు పెట్టినరో దేవుడికి తెలుసు. పెట్టినోరికి తెలుసు. ఆ గజ్జి కుక్కకు తెలుసు. నిజం ఇంకోరికి తెల్దు. నిజం గజ్జికుక్కగా మా పల్లెల్లో సచ్చిపోదాది — తెలిసిన దేవుడికి బయమేమో ... మా అలాగా మడుసుల కేది జరిగినా బయటికిరాదు.

అందుకని బాబూ తవ రెళ్ళిపొండి. ఏయో కొంపల్ని నిలబెట్టుకుంటాం. ఈ సారి మాత్తరం అంటు తగలడకుండా సూడండి. మా కదే తవరు సేసే మేలు'' అప్పన్న కళ్ళు ఎర్రబడ్డాయి.

"ఏమిటిరా నువ్వనేది— ఇంతకూ మీ గుడిసెల్ని తగులబెట్టింది ఎవ్వరంటావ్?'' వెంకునాయుడు ఇంతవరకూ వోపిగ్గా విని గద్దించి అడిగాడు.

"ఎవురు పెడతరు బాబూ! తవరుగోరి నడిగితే యెల్లరెడ్డి గోరి మడుసు లంటారు. యెల్లరెడ్డిగో నడిగితే ఎంకునాయుడుగారి మడుసు, లంటరు. తవు రిద్దరూ పెద్దోరే ... సేతినిండా బూమీ, సలవ బంగలాలూ ఉండె — రేపొయిన గోరూ మమ్ముల్ని పలకరించటాని కొస్తరు — ఆయినొచ్చినా ఇదే అంటం బాబూ! ఎళ్ళిరండి ...''

అప్పన్న కళ్ళు ఎర్రబడ్డాయి. అప్పటివరకూ వెంకునాయుడిని ఆశగా చూసిన జనానికి అప్పన్న మాటల్లో ఏదో నిజం బయటకొస్తున్నట్టు తోచింది.

శేషులూ, కోటీ ఒక్కసారి లేచారు.

శేషులు అందుకొని —

"ఏటే అట్టాడుగుతవ్ మామా! తొంచినోళ్ళం మనకు పోయేదేంటే ... ఉంద గుడిసె లెట్టుతిరిగి పోయినయ్. ఇక మనకాడ నుండది దరిద్రవే. సివర్లో పోతే అదే పోతది! పెట్టిన దొంగవా బిడ్డ డెవుడో తెలుసుకోవాల. దెబ్బకు దెబ్బ ఎదురు తియ్యాల.

"అంతే ... ఎదురుదెబ్బ తియ్యాల'' కోటి అన్నాడు.

"మీరంతా ఆవేశంలో ఉన్నార్రా. ఎవరు మేలు చేసేదీ ఎవరు కీడు చేసేదీ నిదానంగా మీకే తెలుస్తుంది. ఆలోచించుకుని మరీ రండి. నందనరావు గారు మీకోసం ఎప్పుడూ రెడీగానే ఉంటారు...'' వెంకునాయుడు పల్లెజనంతో అని నందనరావుగారి వైపుకి తిరిగి —

"పదండి వెళ్దాం'' అన్నాడు.

అంతా వెనుదిరిగి పోయారు.

* * * *

వెంకునాయుడి కారాత్రి సరిగా నిద్రపట్ట లేదు. నిజం బయటబడి పివ్వమిస్తే ...

నందనరావు అవివేకమైన ఆలోచన్ని తను ఆచరణలో పెట్టాడు. తను ఎగరేసిన అగ్గి బావుటా తిరిగి తనమీదే ఎగిరితే —

ఆయనకు ముచ్చెమటలు పట్టాయి.

అప్పన్న అంతకు తెగిస్తాడా?

పొలాల మీదున్న గడ్డినంతా వూరిలోనికి తోలించి బదు వాములుగా అక్కడక్కడ వేసుకున్నాడు. ఈ చర్యతో పల్లె జనానికి వెంకునాయుడు మీద మరి కాస్త అనుమాన వేసింది.

కానీ ...

గొప్పల్లాంటి పల్లెజనం ఎప్పుడో నిర్ణయించుకున్నారు. గొప్పుల నోటి దగ్గరి తిండి తీయకూడదని.

గట్టిగా నిజం బయట పడ్డాక — తీస్తే వెంకునాయుడ్నే ఎదురు దెబ్బ తీయాలని.

తను రాజనీతితో పల్లె మది కాస్త ఎడం అయ్యేసరికి వెంకునాయుడికి మరి కాస్త జాగ్రత్త ఎక్కువయ్యింది. *

( 2—4—'80 ప్రభ వారపత్రికలోని శ్రీ విద్వాన్ విశ్వంగారి సంపాదకీయానికి కృతజ్ఞతతో )

